అల్లసాని పెద్దన ఉత్పల మాలిక

ఉ. పూత మెరుంగులుం బసరుపూపబెడంగులుఁ జూపునట్టివా?
కైతలు? జగ్గునిగ్గు నెన గావలె గమ్మునఁ గ మ్మనన్వ లెన్
రాతిరియుం బవల్, మఱుపురాని హొయల్ చెలి యూరజంపు ని
ద్దా తరితీపులం బలెను దారసిలన్వలె లోఁ దలంచినన్
బాఁతిగఁ బైకొనన్వలెను బైదిలి కుత్తుకలోని పల్లటీ
కూఁత లనన్వలెన్ సొగసు కోర్కులు రావలె నాలకించినన్
జేతి కొలందిఁ గౌగిటను జేర్చిన కన్నియ చిన్నిపొన్ని మే
ల్మాతల చన్ను దోయివలె ముచ్చట గావలెఁ బట్టిచూచినన్
డాతొడనున్న మిన్నుల మిటారపు ముద్దుల గుమ్మ కమ్మనౌ
వాతెఱ దొండపండు వలె వాచవి గావలెఁ బంట నూదినన్
గాతలఁ దమ్మి చూలిదొర కైవసపుంజవరాలి సిబ్బెపు
స్మే తెలి యబ్బురంపుజిగి నిబ్బరపుబ్బగు గబ్బిగుబ్బపొం
బూఁతల నున్నకాయ సరిపోఁడిమి కిన్నెర మెట్లబంతి సం
గాతపు సన్న తంతి బయ కారపుఁ గన్నడ గౌళ పంతుకా
సాతత తానతానల పసం దివుటాడెడు గోటమీటు బల్
మ్రోఁతలనుంబలెన్ హరువు మొల్లము గావలె నచ్చ తెల్గు లీ
రీతిగ; సంస్కృతంబు పచరించిన పట్టున భారతీ వధూ
టీ తపనీయగర్భ నికటీభవ దాననపర్వ సాహితీ
భౌతిక నాటకప్రకర భారత భారత సమ్మత ప్రభా
శీతనగాత్మజా గిరిశ శేఖర శీతమయూఖ రేఖికా
పాత సుధాప్రపూర బహుభంగ ఘుమంఘుమఘుంఘుమార్భటీ
జాతక తాళయుగ్మ లయసంగతిచుంచు విపంచికా మృదం
గాతత తేహితత్తహిత హాధతదంధణుధాణుదింధిమి
వ్రాత లయానుకూల పదవార కుహూద్వహ హారి కింకిణీ
నూతన ఘల్ఘలాచరణ నూపుర ఝూళఝుళీ మరంద సం
ఘాత వియద్ధునీ చకచక ద్వికచోత్పల సార సంగ్రహా
యాత కుమార గంధవహ హారి విలాస సుగంధ యుక్తమై
చేతము చల్లఁజేయవలె జిల్లునఁ జల్లవలె న్మనోహర
ద్యోతక గోస్తనీఫల మధుద్రవ గోఘృత పాయస ప్రసా
రాతిరస ప్రసార రుచిర ప్రసరంబుగ సారెసారెకున్

సేకరణ: అష్టావధాని రాంభట్ల పార్వతీశ్వర శర్మ, విశాఖపట్టణం.
సెల్: 92478 59580.